www.vishalabharati.com
epaper:vishalabharati.com
గురువారం, హైదరాబాద్
12 అక్టోబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక



## తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు అండగా ఉందాం

టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్.

5



## చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జిగా బర్క కృష్ణ యాదవ్

బీఎస్పీ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జిగా బర్క కృష్ణ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు బిఎస్పీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు.

3



## మీలో ఒకడినై ఉంటా .. మీకు నీడగా నిలుస్తా

మీలో ఒకడినై ఉంటా మీకు నీడగా నిలుస్తా అంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం సత్యమని కాంగ్రెస్ గెలుపును ఏ శక్తి ఆపలేదని శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ యాదవ్ అన్నారు.

3



## గీతంలో ఘనంగా అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'ఘనీభవించిన పదార్థ భౌతిక శాస్త్రంలో పురోగతి' అనే అంశంపై హైబ్రీడ్ పద్ధతిలో నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు బుధవారం ఘనంగా ప్రారంభమైంది.

5

## గడప గడపకు బిజెపి ప్రజా యాత్ర

- కుటుంబ పాలనకు చర్మ గీతం పడే రోజులు అతి దగ్గరలో ఉన్నాయి
- కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల దొంగ హామీలను నమ్మకండి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్

3








# ఆట మొదలు పెట్టిన కాట

### కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల ప్రచారం

- అండూరులో కాంగ్రెస్ బహిరంగ సభ
- కాటకు హారతులు పట్టిన మహిళలు
- ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ కార్యకర్తలు

**పటాన్ చెరు-విశాలభారతి:**

కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఎన్నికల ఆట మొదలు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల ప్రచారం షురూ చేశారు. జిన్నారం మండలం అండూరు గ్రామం నుండి ఆరు పథకాల ప్రచారాన్ని ప్రారంభించారు. అండూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సభకు కాట శ్రీ నివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనకు మహిళలు హారతులు పట్టారు, కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. సభలో కాంగ్రెస్ పార్టీ

..మిగతా |2| లో



## ఆశీర్వదించండి... అభివృద్ధి చేస్తా

### టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడిపల్లి,విశాలభారతి:** రాష్ట్రంలో ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో మేడ్చల్ నియోజకవర్గంలో రాజకీయం ఒకసారిగా వేడెక్కింది. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఓబీసీ డిక్లరేషన్ కమిటీ కో చైర్మన్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా

..మిగతా |2| లో

## అసెంబ్లీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

- ఆఫీసర్లు ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలి
- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్



హైదరాబాద్ , విశాల భారతి: రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ పోలీసు సిబ్బందితో బుధవారం ఉప్పల్ ట్రాఫిక్ డీసీపీ ఆఫీస్ లో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అనంతరం సీపీ ఆఫీసర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అసెంబ్లీ ఎలక్షన్ల కోసం నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల సంఘం నియంత్రణలో

..మిగతా |2| లో




# ఆట మొదలు పెట్టిన కాట

- **కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల ప్రచారం**
- **అండూరులో కాంగ్రెస్ బహిరంగ సభ**
- **కాటకు హారతులు పట్టిన మహిళలు**
- **ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ కార్యకర్తలు**




**పటాన్ చెరువిశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఎన్నికల ఆట మొదలు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల ప్రచారం షురూ చేశారు. జిన్నారం మండలం అండూరు గ్రామం నుండి ఆరు పథకాల ప్రచారాన్ని ప్రారంభించారు. అండూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సభకు కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనకు మహిళలు హారతులు పట్టారు, కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారెంటీలను కాట శ్రీనివాస్ గౌడ్ ప్రజలకు వివరించారు, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాల హామీలను అమలు చేసి తీరుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, పీసీసీ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ రవీందర్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, మండల్ ప్రెసిడెంట్స్ వడ్డె క్రిష్ణ, నర్సింగ్ రావు, సుధాకర్ గౌడ్, ఎంపీటీసీలు నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాజు గౌడ్, జనరల్ సెక్రటరీలు సత్యనారాయణ, లక్ష్మణ్, క్రిష్ణ రెడ్డి, సంగారెడ్డి జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ, సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, సంగారెడ్డి జిల్లా కన్వీనర్ వాజీద్, మాజీ ప్రెసిడెంట్ వీరారెడ్డి, మున్సిపాలిటీ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, అసెంబ్లీ ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ మహేష్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, జిన్నారం ఎస్సి సెల్ ప్రెసిడెంట్ సాయిలు, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నరేందర్, మైనారిటీ ప్రెసిడెంట్ సాజీద్, జయశంకర్ గౌడ్, భాస్కర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు పర్వతాలు యాదవ్, ఉప సర్పంచ్ లు రమేష్, రవి, రవి గౌడ్, వార్డ్ మెంబెర్స్ శ్యామ్ సుందర్, దుర్గేష్, నాయకులు రాజు గోపాల్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ చారీ, మల్లేశం, శ్రీశైలం, రవి, కాంగ్రెస్ పార్టీ నాయకలు, కార్యకర్తలు, కె.ఎస్.జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.



# గడప గడపకు బిజెపి ప్రజా యాత్ర

- **కుటుంబ పాలనకు చర్మ గీతం పడే రోజులు అతి దగ్గరలో ఉన్నాయి**
- **కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల దొంగ హామీలను నమ్మకండి**
- **బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** గడప గడపకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా బుధవారం చందానగర్ డివిజన్ పరిధిలోని శివాజీ నగర్ వీకర్ సెక్షన్ టెలిఫోన్ కాలనీలలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమలు కాని హామీలను ఇస్తూ ప్రజలను మభ్య పెట్టేందుకు చూస్తున్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలు ఓటు ద్వారా తిరిగి కొడతారని ఎద్దేవా చేశారు. ఏది ఏమైనా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాషాయం జెండా ఎగరవేయడం పక్క ప్రజల మన్నలను పొంది అభివృద్ధి చేసి మంచి పేరు ప్రతిష్టలు పొందుతారని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి, రామ్ రెడ్డి, రామస్వామి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ గౌడ్, ప్రభాకర్ ,కృష్ణ దాస్, చందర్ యాదవ్, గౌస్ బాయ్, రాజు, అశోక్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

- **ఆఫీసర్లు ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలి**
- **రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్**



**హైదరాబాద్, విశాల భారతి:** రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ పోలీసు సిబ్బందితో బుధవారం ఉప్పల్ ట్రాఫిక్ డీసీపీ ఆఫీస్ లో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అనంతరం సీపీ ఆఫీసర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అసెంబ్లీ ఎలక్షన్ల కోసం నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పని చేయాలనీ, ఎన్నికలను ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని రాచకొండ సీపీ అన్నారు. ఎన్నికలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, ఒకటికి రెండుసార్లు విషయాలు తెలుసుకొని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని, ఎన్నికల విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తుల మీద నిఘా వేసి ఉంచాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాల గుర్తింపు పట్ల స్పష్టతతో ఉండాలని, ఎన్నికల నిర్వహణ పరికరాలు తీసుకెళ్ళే రూట్ చెక్ చేసుకోవాలని పేర్కొన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద ప్రతిష్ట భద్రత ఏర్పాటు చేయాలని మరియు అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. అత్యవసరం ఉన్న పోలింగ్ స్టేషన్ ప్రాంతాలలో సిసి కెమెరాల ఏర్పాటు, పోలింగ్ స్టేషన్ లో మౌలిక సదుపాయాల ఏర్పాటు ముందుగానే చూసుకోవాలని, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేయాలని, ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో ఎదురైన సమస్యలను సృష్టించిన వారి పై పూర్తి నిఘా ఉంచాలని, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలని తెలిపారు. ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టంచే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియోలు వైరల్ చేసే విషయాలు, చిన్న విషయాలైన ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండేలా చూడాలని,సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ అట్టి గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ సీపీ అంబర్ కిషోర్ ఝ ఐపీఎస్, యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర ఐపీఎస్, రాచకొండ ట్రాఫిక్ డిసిపి 1 అభిషేక్ మహంతి ఐపీఎస్, మల్కాజిగిరి డీసీపీ దరావత్ జానకి ఐపిఎస్, ఎస్ఓటి డిసిపి 1 గిరిధర్ ఐపీఎస్, మహేశ్వరం డిసిపి శ్రీనివాస్ ఐపీఎస్, ఎస్బీ డీసీపీ బాలస్వామి ఐపిఎస్, డీసిపి సైబర్ క్రైమ్ అనురాధ ఐపీఎస్, డీసీపీ అడ్మిన్ ఇందిరా, ఎల్బి నగర్ డీసీపీ సాయి శ్రీ, ట్రాఫిక్ డీసీపీ 2 శ్రీనివాసులు, ఉమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా విశ్వనాథ్, డీసీపీ క్రైమ్స్ అరవింద్, అడిషనల్ డీసీపీలు పాల్గొన్నారు.




# ఆశీర్వదించండి... అభివృద్ధి చేస్తా

**టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్.**

**మేడిపల్లి,విశాలభారతి:** రాష్ట్రంలో ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో మేడ్చల్ నియోజకవర్గంలో రాజకీయం ఒకసారిగా వేడెక్కింది. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఓబీసీ డిక్లరేషన్ కమిటీ కో చైర్మన్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోడుప్పల్ బంగారు మైసమ్మ దేవాలయం వద్ద టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి లు పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన పాదయాత్ర వీరారెడ్డి నగర్, ఆర్ఎన్ఎస్ కాలనీ, టెలిఫోన్ కాలనీ, పిఎన్ఆర్ కాలనీ, రాజలింగం కాలనీల మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిది ఏళ్ల కాలంగా అవినీతి పాలన కొనసాగుతుందని ఈ అవినీతి పాలనను అంతమొందించేందుకు ప్రజలు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపించాలని సూచించారు. తొమ్మిదేళ్ల కాలంలో టిఆర్ఎస్ పార్టీ, మంత్రి మల్లారెడ్డి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కు చేసింది శూన్యమని ఆర్టిఏ ద్వారా వారి అధికారులే కుండ బద్దలు కొట్టారని, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే బోడుప్పల్ లో పెండింగ్ లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపెడతామన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కోఆర్డినేటర్ మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సింధుజ రాణి,తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,బోడుపల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ,కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శిలు కొత్త ప్రభాకర్ గౌడ్,విశ్వం గుప్త,హైదరాబాద్ జిల్లా మాజీ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వరలక్ష్మి, సీనియర్ నాయుకులు బాలరాజ్ గౌడ్, రాపోలు శంకరయ్య,నర్సింగ్ రావు గుప్త,బొమ్మక్ రమేష్,వెంకటేష్ గుప్త పోగుల వీర రెడ్డి,సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కుర్రి శివ శంకర్,తోటకూర అశోక్ యాదవ్,గీత రెడ్డి,హరినాథ్ రెడ్డి,పోగుల దిలీప్ రెడ్డి,తోటకూర రాజు యాదవ్,శ్రీనివాస్ రెడ్డి,జ్ఞానేశ్వర్,రాపోలు ఉపేందర్,సింగిరెడ్డి రాజు రెడ్డి ,రసాల కుమార్ యాదవ్, పులకండ్ల శ్రీనివాస్ రెడ్డి,దుడేళ్ల రాజు ముదిరాజ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరప్ప,రాపోలు రామస్వామి,ఏ రాములు,పొన్నం సాయి గౌడ్, చీరాల జంగయ్య,అమరేందర్ రెడ్డి అఫ్జల్ ,మురళి నాయక్,హరి కృష్ణ గౌడ్,సూరి,తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జిగా బర్క కృష్ణ యాదవ్

**ముషీరాబాద్,విశాల భారతి:** బీఎస్పీ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జిగా బర్క కృష్ణ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు బిఎస్పీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం బర్క కృష్ణ యాదవ్ మాట్లాడుతూ బహుజన రాజ్యమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. స్వాతంత్రం వచ్చి ఏండ్లు గడుస్తున్నా బిసి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు రాజ్యాధికారంలో వాటా దక్కకుండా అణగారిన వర్గాలను అణిచివేస్తూ కేవలం పథకాలతో పరిమితం చేస్తున్నారని మండి పడ్డారు. గ్రామ గ్రామాన బహుజనలంతా ఏకమై పథకాలకు పరిమితం కాకుండా రాజ్యాధికారం కోసం పోరాటం చేసి



బహుజన ముఖ్యమంత్రిని చేసుకొని బహుజన్ల ఆత్మగౌరవం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.



# ఇచ్చిన రెన్యూవల్ ఫీజు నోటీసును వెంటనే వెనక్కి తీసుకోవాలి

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు గత కొన్ని రోజులుగా చేస్తున్న రెన్యూవల్ ఉద్యమాన్ని పట్టించుకోకుండా వీసీ ఇష్టానుసారంగా 8 నుండి 10 వేల రూపాయలు నిర్ణయించడం అన్యాయం అని పీజీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట నేలపై కూర్చొని ఇచ్చిన రెన్యూవల్ ఫిజు నోటీసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని నిరసన వ్యక్తం చేశారు.తక్షణమే ఇచ్చిన నోటీసీను వెనక్కి తీసుకొని 3 నుండి 5 వేల మధ్యలో ఫీజును నిర్ణయించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో పీజీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు అవినాష్, సాగర్, శివ, వంశీ, రాకేష్, సందీప్,సాయి, శ్రీకాంత్, పాల్గొన్నారు.



# మీలో ఒకడినై ఉంటా .. మీకు నీడగా నిలుస్తా

- **శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ యాదవ్**
- **కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యం**

**శేరిలింగంపల్లి విశాల భారతి :** మీలో ఒకడినై ఉంటా మీకు నీడగా నిలుస్తా అంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం సత్యమని కాంగ్రెస్ గెలుపును ఏ శక్తి ఆపలేదని శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ యాదవ్ అన్నారు. బుధవారం గడప గడపకు కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం మాదాపూర్ డివిజన్ ధోబీ ఘాట్, చంద్రనాయక్ తండా తదితర కాలనీలో ఉన్న బస్తీ వాసులతో రఘునాథ్ యాదవ్ ముచ్చటిస్తూ ముందుకు కదిలారు. కాంగ్రెస్ పార్టీ పూర్వ అభివృద్ధికి ఇప్పుడు విడుదల చేసిన ఆరు పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకంతో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సైనికుల్లా పనిచేసి అధికారంలోకి తెవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యం వచ్చిన వెంటనే యువకులందరికీ ఉద్యోగ అవకాశాలు వ్యాపార రంగాలలో ప్రత్యేక దృష్టి తీసుకుంటామని రఘునాథ్ యాదవ్ హామీ ఇచ్చారు. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అందరూ కష్టపడి పని చేయాలని యువకులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు, యువకులు, మహిళలు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# సైన్స్ తోనే సమాజ పురోభివృద్ధి

**అబ్బుర పరిచిన సైన్స్ ప్రదర్శనలు : జేవివి**

**సికింద్రాబాద్,విశాలభారతి:** సమాజ అభివృద్ధిలో సైన్స్ పాత్రే అత్యంత ప్రధానమైనదని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోయ వెంకటేశ్వర రావు అన్నారు. సైన్స్ లేని సమాజాన్ని ఊహించ జాలబోమన్నారు అసలు సైన్స్ లేకుంటే సమాజం ఇంతలా అభివృద్ధి అయ్యేది కాదన్నారు. మానవ మనుగడలో ప్రతి సౌలభ్యాన్ని సాధించి పెట్టింది సైన్స్ మాత్రమే అని చెప్పారు. నిజ జీవితంలో సైన్స్ కు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. గుండు పిన్ను నుంచి రాకెట్ వరకు ప్రతిదీ సైన్స్ సాధించిన విజయాలేనని చెప్పారు. జన విజ్ఞాన వేదిక హైదరాబాద్ నగర కమిటీ, ఆంధ్ర మహిళా సభ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ కెమిస్ట్రీ విభాగం సంయుక్తంగా ఆధ్వర్యంలో బుధవారం సైన్స్ ఫర్ సోషల్ అవగాహన సెమినార్ లో అయిన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సెమినార్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సైన్స్ రంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. నేటి నాయకులు, ప్రభుత్వాలు ఆశాస్త్రీయ భావాలను నిస్సిగ్గుగా వ్యాప్తి చేస్తున్నారని అన్నారు. గతంలో ఎవరూ ఏమీ చేయలేదని, జరిగినదంతా అభివృద్ధి కాదని శాస్త్రవేత్తల స్వార్థ రహిత కృషిని, ప్రగతిని, ఫలితాలను చిన్నచూపు చూస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సైన్స్ రంగానికి ఇచ్చే అవార్డులను తొలగించడం ఇందులో భాగమేనని అన్నారు. సైన్స్ రంగాన్ని ప్రోత్సహించాల్సిన నేతలు దాన్ని నిర్వీర్యపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి ప్రజల సొమ్ముతో నడిచే విశ్వవిద్యాలయాల్లో అశాస్త్రీయ జ్యోతిష్యాన్ని, భూత వైద్యాన్ని పాఠ్యాంశాలుగా ప్రవేశ పెట్టడం సమాజ తిరోగమనానికి నిదర్శనం అన్నారు. పురాణ గ్రంథాల్లో ఉన్న అంశాలను నిజమైన సైన్స్ అని ప్రచారం చేయడానికి సూడో సైంటిస్టులు పూనుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మూఢనమ్మకాలను పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. ప్రజాతంత్ర వాదులు, సైన్స్ కార్యకర్తలు వీటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఆంధ్ర మహిళా సభ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్. పి. రజిని మాట్లాడుతూ.మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ఒకప్పుడు వంటింటి కుందేలుగా ఉన్న స్త్రీలు నేడు అన్ని రంగాల్లో ప్రతిభ చూపుతున్నారని కొనియాడారు. వారిని ప్రోత్సహిస్తే మరిన్ని అద్భుతాలు సృష్టిస్తారని చెప్పారు. మహిళల కృషి లేనిదే ఏ రంగము సంపూర్ణంగా అభివృద్ధి చెందదన్నారు. సమాజ అభివృద్ధి అయినా మహిళా సాధికారత అయిన ప్రశ్నతోనే మొదలవుతుందన్నారు. ప్రశ్న అన్ని రంగాల అభివృద్ధికి మూలమన్నారు. ప్రతి వ్యక్తి తనను తాను ప్రశ్నించుకుంటే రేపు మరింత అభివృద్ధి సాధించవచ్చు అన్నారు. అనంతరం జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు ఈ. చంద్రయ్య మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దొంగ బాబాలు, స్వాములు చేసే మోసాలను సైన్స్ ప్రయోగాలతో వివరించారు. నీటి నుంచి మంట పుట్టించడం, మంటల్లో నడవడం, వేడివేడి బజ్జీలను నూనెలో నుంచి చేతులతో తీయడం లాంటి ఎక్స్పరిమెంట్ను చేసి చూపించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఝాన్సీ రాణి, కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ కిరణ్ మై, జనవిజ్ఞాన వేదిక నగర ప్రధాన కార్యదర్శి ఎస్. లింగస్వామి, నగర నాయకులు అల్తాఫ్, రాజశేఖర్, సాయి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు,ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో కాన్ఫిడెన్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండాలి

**చైర్మన్ శ్రీనివాస్ ఆచార్య**

**సికింద్రాబాద్,విశాలభారతి:** విద్యార్థుల్లో కాన్ఫిడెన్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ ,కమిట్మెంట్ ఉంటే జీవితంలో రాణిస్తారని విశ్వ విశ్వాని ఎడ్యుకేషనల్ చైర్మన్ శ్రీనివాస్ ఆచార్య అన్నారు. బుధవారం ఓయూ కామర్స్ కళాశాల ఎంబిఏ విద్యార్థుల ఇంటరాక్షన్ కార్యక్రమంలో అయిన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఓయూ ఎంబిఏ విభాగం అందిస్తున్న సేవాలను శ్రీనివాస్ అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు విద్యా లో జీవితంలో ఎలా రాణించాలో వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండ్ హెడ్ ప్రో. డి.శ్రీరాములు,ప్రో.స్మిత సాంబ్రాణి,ప్రో.సుధ,ప్రో. జహంగీర్,డా.వి.సమున్నత విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణ,పట్టుదలతో విజయం సొంతం

**కొందుర్గు,విశాలభారతి:** మన చేస్తున్న పని పట్ల క్రమశిక్షణ,పట్టుదల ఉంటే విజయం మన సొంతం అవుతుందని గ్రంథాలయ చైర్మన్ పెరుమాళ్ళ లక్ష్మినరసింహారెడ్డి అన్నారు. తెలంగాణ పోలీస్ కానిస్టేబుల్ నియామక బోర్డు ప్రకటించిన తుది పరీక్షల పలితాలలో ఎంపికైన మండల పరిధిలోని తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ ని గ్రంథాలయ చైర్మన్ పెరుమాళ్ళ లక్ష్మినరసింహ రెడ్డి, వైస్ చైర్మన్ అందె మహేశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణ ,పట్టుదల ఉంటే ఎలాంటి విజయమైనా సొంతమవుతుందని అన్నారు.అదేవిధంగా నియామకాల్లో గతంలో ఎప్పుడూ లేనివిధంగా అధికసంఖ్యలో ఎంపిక కావడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి అల్లాడ శేఖర్,డైరెక్టర్స్ శంకర్ గౌడ్,అందె జంగరాజ్, అబ్దుల్ రవూఫ్, బీఆర్ఎస్ నాయకులు దిలీప్, తంగెళ్ళపల్లి నాయకులు ప్రవీణ్ కుమార్, ఎద్దు నర్సింహ, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.








# కాంగ్రెస్ లో చేరికలు

- ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటాలకు మద్దతుగా
- కాంగ్రెస్ పార్టీలో చేరారు
- తుంగతుర్తి రవి

**మేడిపల్లి, విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని 2వ వార్డు పిఎంసి అధ్యక్షులు తుంగతుర్తి రవి , మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రూ నాయక్ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ తోటకూర జంగయ్య యాదవ్ సమక్షంలో యువజన నాయకులు మూడవత్ మల్లేష్ నాయక్, మోత్కూరు చందు , ఎల్లపాగ శివ, ఇరుగు మల్లికార్జున్ , ధరావత్ యాకూబ్ నాయక్,K సాయిరాం రెడ్డి, గరిగే శ్రీనివాస్, గుగులోత్ శ్రీనివాస్ నాయక్, భూక్య ఎంకన్న నాయక్ ధరావత్ భాషా నాయక్, ధరావత్ శీను నాయక్, ధరావత్ బిక్షం నాయక్, లకావత్ నరేందర్ నాయక్, ధరావత్ రాము మొదలగు అనేకమంది యువజన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి పనాల శ్రీనివాస్ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ లు ముదిగొండ, పవన్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీనియర్ ధేనియా నాయక్ ఉపాధ్యక్షులు ఎర్ర ఐలేష్ యాదవ్, మజార్ భాయ్ , కవిడా కుమార్ కుమార్, బండిరాల భాస్కర్ ,బర్రె నాగరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగే ఉదయ్ రాజ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ సుదీప్, మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నందిత గౌడ్ , నిర్మల పాల్గొన్నారు.

# 'కాలనీ సంక్షేమానికే ప్రాధాన్యం'

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూరు 18వ వార్డు వైఎస్ఆర్ నగర్ కాలనీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గోపాల్, అధ్యక్షుడిగా పాకూరి శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా దోమలపల్లి శ్రీధర్ ఎన్నికయ్యారు. కోశాధికారిగా భద్రు, ఉపాధ్యక్షులుగా బాలు, సహాయ కార్యదర్శిగా పెద్దిరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాలనీ సంక్షేమం, అభివృద్ధి కోసం తమ కమిటీ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దార్ల ఇంద్రసేనా, చంద్రునాయక్, అజీజ్‌పాషా, కృష్ణ, పాండు, విష్ణుకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# 'పార్క్ స్థలాన్ని కాపాడాలి'

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** అబ్దుల్లాపూర్‌మెట్‌లోని సర్వే నెంబర్ 242/2, 4లోని సుమిత్రాబాయి వెంచర్‌లో పార్క్ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని సీపీఎం మండల నాయకులు గుండె శివకుమార్ ఆరోపించారు. పార్కు స్థలం కబ్జాకు యత్నిస్తున్నవారిపై కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పంచాయతీ సెక్రటరీకి వినతిపత్రం అందజేశారు. పంచాతీ పరిధిలో కబ్జాలు, పర్మిషన్‌లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బూర్గుల ప్రభాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య జూనియర్ కళాశాల

### విద్యార్థి అదృశ్యం



**మేడిపల్లి,విశాల భారతి:** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థి అదృశ్యం అయిన ఘటన జరిగింది. మేడిపల్లి సీఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన బాలరాజు (17) తండ్రి వెంకటయ్య బోడుప్పల్ శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం విద్యార్థి కనిపించడం లేదని తెలియజేయడంతో తెలిసిన బంధువుల వద్ద విచారించగా ఏ విధమైన సమాచారం లేకపోవడంతో బుధవారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేస్తున్నామని తెలియజేశారు.



# మంత్రి కేటీఆర్ ను కలిసిన కొండేటి కృష్ణారాయులు

తార్నాక,విశాల భారతి: రాష్ట్ర మున్సిపల్ ఐటి మినిస్టర్ కేటిఆర్ ను తార్నాక డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యూత్ లీడర్ కొండెండి కృష్ణరాయులు ప్రగతి భవన్ లో కలిశారు. మాణికేశ్వర్ నగర్ బస్తీలో నివసిస్తున్న పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు హాస్పిటల్ ఎంత అవసరమని మంత్రి కేటీఆర్ కు వివరించారు. మాణిక్యేశ్వర్ నగర్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరామని, అందుకు ఎన్నికల తర్వాత పద్మారావు గౌడ్ తో కలిసి వచ్చి శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.



# మన ఓట్లు మనకే మన సీట్లు మనకే

### బిసి జన జాగరణ ఐక్యవేదిక చైర్మన్ భేరీ రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** జగద్గిరిగుట్ట ఆల్విన్ కాలనీ శేరిలింగంపల్లి బిసి జన జాగరణ ఐక్యవేదిక చైర్మన్ భేరీ రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భేరీ రామచందర్ యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్న బీసీలకు ఇంకా రాజ్యాధికారం రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణాలు బీసీలందరినీ విడదీసి జెండా మోసి బానిసలుగా వాడుకొని రాజ్యమేలుతున్నారు, బీసీ లందరూ ఏకమై ఐకమత్యంతో పనిచేసి రాజ్యాధికారం పొందాలి అని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కొంటు ముకుందం, మున్నూరు కాపు సంఘం నాయకులు సీనియర్ జర్నలిస్ట్ కృష్ణ,గౌడ సంఘం నాయకులు ప్రవీణ్ గౌడ్, చాత్తదా శ్రీ వైష్ణవ సంఘం సభ్యులు పట్లూరి కృష్ణమోహన్, మేదరి సంఘం యువ నాయకుడు, కోంటు సుమన్, మియాపూర్ బీసీ సంఘం అధ్యక్షులు నరసింహ ముదిరాజ్, శంకర్ ముదిరాజ్, వడ్డెర సంఘం నాయకులు లక్ష్మణ్, ముదిరాజ్ సంఘం నాయకులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు



# బీజేపీ ప్రభుత్వం రాగానే ఇంటి పన్నులు, నల్లా బిల్లులు తగ్గింపు

- గాయత్రి నగర్ లో పర్యటించిన బీజేపీ నేత అందెల శ్రీరాములు
- కార్పొరేటర్ సబితా రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

**మహేశ్వరం, విశాల భారతి:** బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీర్‌పేట్ కార్పొరేషన్ లో వసూళ్లు చేస్తున్న ఎక్కువ ఇంటి పన్నులు, నల్లా బిల్లులు తగ్గించేందుకు కృషి చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు హామీ ఇచ్చారు. కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ విందు, సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములుకు కాలనీ సమస్యలు, టాక్సులపై స్థానికులు ఫిర్యాదు చేశారు. రెండు నెలలు ఆగితే బీజేపీ ప్రభుత్వం రాగానే మౌలిక సదుపాయాలు, అడ్డగోలు పన్నులను తగ్గిస్తామని శ్రీరాములు హామీ ఇచ్చారు. మంత్రి సబితమ్మ అభివృద్ధి పేరుతో కారెక్కి... నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను, దళిత బంధు, బీసీ బంధు ఇవ్వకుండా అన్ని వర్గాలను మోసం చేస్తున్నారని అందెల శ్రీరాములు యాదవ్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, గడ్డం జగన్, మహేష్, రఘు, కసిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, కాలనీపెద్దలు సహా పలువురు బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



# ఎంబీసీ కులాలకు వైస్ చైర్మన్ పదవి ఇవ్వాలి

**తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి.**

హైదరాబాద్,విశాల భారతి: విద్యా ఉద్యోగ ఉపాధి ఆర్థిక రాజకీయంగా అభివృద్ధికి దూరంగా నిర్లక్ష్యం కాబడ్డ కులాలను వెంటనే అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి పేర్కొన్నారు. రాజకీయంగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎంపీలు లేనందు వల్లనే ఎంబీసీ సంచార జాతులు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఎంబీసీ 36 కులాలకు వస్తుందని గంపెడు ఆశతో ఎదురు చూస్తే చివరికి నిరాశనే కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎంబీసీ కార్పొరేషన్కు వైస్ చైర్మన్, డైరెక్టర్లను



ఎంబీసీ 36 కులాల చెందిన వారికి నియమించాలని బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో కోరారు.



# దివ్యాంగుల సమస్యలను మేనిఫెస్టోలో పెట్టాలి

**డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డేఫ్.**

ముషీరాబాద్,విశాల భారతి: అన్ని రాజకీయ పార్టీలు దివ్యాంగుల సమస్యలను ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచాలని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డేఫ్ డిమాండ్ చేసింది. బుధవారం నల్లకుంట లోని రాష్ట్ర కార్యాలయంలో బంధిరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డేఫ్ నేషనల్ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగులందరికీ 10 వేల పెన్షన్ ఇవ్వాలని, చట్టసభల్లో నాలుగు శాతం దివ్యాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీకి ప్రత్యేక క్యాలెండర్ విడుదల చేయాలని, దివ్యాంగులకు చదువుల నిమిత్తం లేకుండా అందరికీ మూడు చక్రాల మోటార్ వాహనాలు, 5జి మొబైల్ ల్యాప్ టాప్ ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. రేషన్ దుకాణంలో అన్ని రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని అన్ని ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాలకు అనుమతి ఇవ్వాలని దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను అన్నిటిని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచాలని ఆయా రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నేషనల్ కో కన్వీనర్ కే వెంకటేష్ గౌడ్, డి కిషోర్ పాల్గొన్నారు.



# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా తెలంగాణ

**కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్.**

షాద్ నగర్,విశాలభారతి: దేశంలోనే అన్ని రాష్ట్రాలకు అభివృద్ధిలో కేరాఫ్ అడ్రస్ గా తెలంగాణ రాష్ట్రం మారిందని కేశంపేట ఎంపీపీ వై.రవీందర్ యాదవ్ అన్నారు.బుధవారం మండలపరిధిలోని కాకునూర్ గ్రామానికి చెందిన 30మంది యువకులు సింగిల్ విండో చైర్మన్ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎంపీపీ రవీందర్ యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమంకు మద్దతుగానే ఇతర పార్టీల నాయకులు బిఆర్ఎస్ లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జంగారెడ్డి, దామోదర్ రెడ్డి, వలికె శ్రీను, సొంటే శ్రీశైలం, సొంటే రమేష్, కడుపు శ్రీను, బుడ్డోళ్ల శ్రీకాంత్, కర్రోళ్ల నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు అండగా ఉందాం

**టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లిశంకర్.**

**షాద్ నగర్,విశాలభారతి:** అమరుల త్యాగాలను చూసి చలించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిందని,తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు వచ్చే ఎన్నికలలో అండగా ఉందామని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లిశంకర్ అన్నారు.షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం పోమాల్ పల్లి గ్రామంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా వివిధ పార్టీలకు చెందిన దాదాపు 40 మంది కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గూడ వీరేష్, గ్రామ డిప్యూటీ సర్పంచ్ అనుమగళ్ల రమేష్ ఆధ్వర్యంలో వీర్లపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి వీర్లపల్లి శంకర్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపును ఏ శక్తి ఆపలేదని అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ రాబోయే రోజుల్లో అధికారంలోకి రావడానికి అందరం సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లనమోని యాదయ్యయాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి,వై. గిరియాదవ్,పురుషోత్తంరెడ్డి చెదురువెల్లి భాస్కర్ గౌడ్, తుమ్మల గోపాల్,రావులపెంటయ్య,రూప్లా నాయక్,ఐఎన్టియుసి రఘునాయక్,సీతారాం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.









# గీతంలో ఘనంగా అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

- **పాల్గొన్న అంతర్జాతీయ నిపుణులు**
- **దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన సదస్యులు**

**పటాన్‌చెరువిశాలభారతి:** గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'ఘనీభవించిన పదార్థ భౌతిక శాస్త్రంలో పురోగతి' అనే అంశంపై హైబ్రీడ్ పద్ధతిలో నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు బుధవారం ఘనంగా ప్రారంభమైంది. సదస్సు చైర్ ప్రొఫెసర్ అశోక్ ఛటర్జీ జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ఆరంభించి, సదస్సు ప్రొసీడింగ్ లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశ్వవ్యాప్తంగా ఉన్న నిపుణులను ఒకచోట చేర్చి వినూత్న ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి, ఆధునిక కండెన్స్డ్ మేటర్ ఫిజిక్స్ లో తాజా పరిణామాలను పంచుకోవడానికి ఈ సదస్సు తోడ్పడుతుందన్నారు. సభాధ్యక్షత వహించిన స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి జెయిస్ కె.నగేష్ మాట్లాడుతూ.. ఈ రంగంలోని అంతర్ విభాగ స్వ




భావాన్ని ప్రస్తావించడంతో పాటు యువత దీనిని సద్వినియోగం చేసుకుని, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సు విజయవంతం కావాలని గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ అభిలషించారు. ఈ సదస్సులో భాగంగా, బెంగళూరులోని ఐఐఎస్సీకి చెందిన ప్రొఫెసర్ విజయ్ బి.షెయోమ్, రష్యా సెయింట్ పీటర్స్ బర్గ్ లోని ఐటీఎంవో విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ ఇగోర్ యు.పొసాన్, టర్కీ ఇజ్మీర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన ప్రొఫెసర్ ఆర్.తుగ్రవల్ సెంగర్, ఐఐటీ హైదరాబాద్ కు చెందిన ప్రొఫెసర్ జె.సూర్యనారాయణ కీలకోపన్యాసాలు, ఆహ్వాన ఉపన్యాసాలు చేశారు. దీనికి సమాంతరంగా మౌఖిక, పోస్టర్ ప్రదర్శనలు కూడా నిర్వహించారు. భౌతికశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వం మాట్లాడుతూ.. ఆ విభాగం లోని అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్ల వివరాలతో పాటు ఇప్పటివరకు దాదాపు 150 పరిశోధనా పత్రాలను ప్రచురించినట్టు పేర్కొన్నారు. కన్వీనర్ డాక్టర్ ఐవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ తనకు 170 పరిశోధనా పత్రాలు అందాయని, వాటిలో నుంచి 112 ఎంపిక చేశానున్నారు. ఈ సదస్సులో నాలుగు కీలకోపన్యాసాలు, 12 ఆహ్వానిత ఉపన్యాసాలు, 36 మౌఖిక ప్రదర్శనలతో పాటు 60 పోస్టర్లను ప్రదర్శించనున్నట్టు చెప్పారు. వివిధ విభాగాలకు చెందిన పరిశోధకులు, నిపుణుల మధ్య ఫలవంతమైన చర్చలు, సహకారాలకు వేదికను కల్పిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సు మరో రెండు రోజుల పాటు కొనసాగనున్నది.